క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

అడ్డాకుల: మండలంలోని శాఖాపూర్‌కు చెందిన నడిమింటి హనుమయ్య ఆకస్మికంగా మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్‌రెడ్డి, సర్పంచ్ జయన్నగౌడ్, సీఈఓ వెంకటయ్యగౌడ్‌లు పరామర్శించి నివాళులర్పించారు. మృతుడి భార్య మణెమ్మను ఓదార్చి అంత్యక్రియల కోసం సింగిల్ విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్లు పొన్నకల్ కృష్ణయ్య, సంజీవరెడ్డి, నాగరాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

నేడు కొత్తమొల్గరలో వనభోజనాలు



భూత్పూర్: మండలంలోని కొత్తమొల్గరలో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని అన్ని వార్డులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను అందజేసి ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

మిత్రుడికి చేయూత



దేవరకద్ర రూరల్: కౌకుంట్లకు చెందిన నీలి చక్రధర్ 15రోజులగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కౌకుంట్ల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001–02లో చక్రధర్‌తో పాటు పదో తరగతి చదువుకున్న తోటి మిత్రులందరూ రూ.67వేలు జమచేసి ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

భగవద్గీత గ్రంథాల పంపిణీ



కోయిల్‌కొండ: భగవద్గీత చదవడం ద్వారా జ్ఞానాన్ని పొందుతారని త్రైతసిద్ధాంత ప్రభోద సేవా సమితి సభ్యులు శివ, శ్రీహరి, నర్సయ్య అన్నారు. శివరాత్రి సందర్భంగా ఆదివారం మండలంలోని అనంతపూర్‌లో ఆధ్యాత్మిక గ్రంథాలు, హిందూ ధర్మ ప్రచారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమావేశం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని దయానంద విద్యామందిరం 1997–98 విద్యార్థులు ఆదివారం స్థానిక భవానీ ఫంక్షన్‌హాల్‌లో సమావేశమయ్యారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, పార్లమెంట్ ఇన్‌చార్జ్ రమేశ్ ముదిరాజ్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశంలో పార్టీకి బలం పెరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలను చూడబోతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని విమర్శించారు. హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలను గెలిపించుకునే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ఎర్ర శేఖర్, డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్‌కుమార్, ప్రదీప్‌గౌడ్, నాయకులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, బెనహర్, వసంత, అవేజ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ

మహబూబ్‌నగర్ రూరల్: పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ అని పలువురు వక్తలు అన్నారు. బహుజన మహనీయుల శోభాయాత్ర కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జై భీమ్ చౌరస్తాలో శివాజీ చిత్రపటానికి దళిత బహుజన సంఘాల ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణకు బ్రిటీష్ సైన్యంతో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు శివాజీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘుపతి, రమేష్, ఎల్.రమేష్, జక్కా గోపాల్, అంజమ్మ, కొండన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడూర్‌లో...

మండలంలోని కోడూర్‌లో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. యువకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాజుగౌడ్, చెన్నయ్య, హన్మంతు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు బండమీదిపల్లి చౌరస్తా వద్ద ఉన్న భవానిమాత, శివాజీ విగ్రహాలకు పూజలు, ధ్వజారోహణం నిర్వహించి మోటార్‌బైక్ ర్యాలీ ప్రారంభమై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, అశోక్ టాకీస్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, న్యూటౌన్ నుంచి శెట్టి కాంప్లెక్స్ వద్ద ఉన్న శివాజీ విగ్రహం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, నాయకులు బుచ్చారెడ్డి, నరేందర్, విశ్వనాథ్, రాచాల జనార్దన్, బుట్ట శ్రీను, సురేష్, లక్ష్మీనారాయణ, బజరంగ్‌దళ్ సభ్యులతోపాటు వివిధ పార్టీల నాయకులు, ధార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం రాజేంద్రనగర్‌లో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య, పద్మశాలీ సంఘం నాయకులు సారంగి లక్ష్మీకాంత్, రాములు, లక్ష్మి, శకుంతల పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, యువకులు

మహమ్మదాబాద్: ఛత్రపతి శివాజీ జయంతిని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాయిపల్లిలో మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, పుల్లారెడ్డి, భీమయ్య, కృష్ణ పాల్గొన్నారు.

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శివాజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వెంకటేష్, వీహెచ్‌పీ నాయకులు చంద్రయ్య, తిప్పారెడ్డి, నిరంజన్‌రెడ్డి, చెన్నారెడ్డి, నరేష్, ఆరెకటిక సంఘం నాయకులు రమేశ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్: ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయసాధలో యువత భాగస్వాములు కావాలని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు తిర్మలాపూర్‌లో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బచ్చిరెడ్డి, ఎంపీపీ సుశీల, నాయకులు జగన్‌నాయక్, శ్రీశైలం యాదవ్, నరహరి, సత్యయ్య పాల్గొన్నారు.

గండేడ్: ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని నడవాలని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తెలిపారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. చౌదర్‌పల్లికి చెందిన జట్టు మొదటి బహుమతి సాధించగా, సలకర్‌పేట్ జట్టు ద్వితీయ బహుమతి సాధించారు. అనంతరం గ్రామంలో ఛత్రపతి జయంతి ర్యాలీ భారీగా యువకులు నిర్వహించారు. మండలంలోని వెన్నాచేడ్, రంగారెడ్డిపల్లి, గండేడ్ తదితర గ్రామాల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్, ఎస్‌ఐ సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని మోతీఘనపూర్, ఉడిత్యాల, పెద్దరేవల్లి గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యాదగిరి రెడ్డి, నర్సింహులు, కృష్ణాజీ, యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాలు, లోకిరేవు శివాజీ యువజన సంఘం, మరికల్ శివాజీ యువజన సంఘం, కొండాపూర్, యన్మన్‌గండ్ల, చౌడూర్, లోకిరేవు గ్రామాల యువజన సంఘాలు, సీనియర్ సిటిజన్లు వేర్వేరుగా ఛత్రపతి జయంతిని నిర్వహించారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు బాలా త్రిపుర సుందరి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ రాంప్రసాద్‌జీ, శ్రీశైలం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాతబజార్ హనుమాన్ ఆలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జెడ్పీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బొటానికల్ గార్డెన్‌లో శివాజిమహరాజ్ జయంతి పురస్కరిచుకుని మొక్కలు నాటారు. సరస్వతి శిశు మందిరంలో, గంగాపురంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

చిన్నచింతకుంట: మండలంలోని లాల్‌కోటలో యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మిడ్జిల్: ఛత్రపతి జయంతిని పురస్కరించుకొని ఆదివారం రాత్రి మండల కేంద్రంలో హిందూవాహిని ఆధ్వర్యంలో సీతారామాంజనేయ స్వామి ఆలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న నాయకులు



నవాబుపేట మండలం లోకిరేవులో..



జిల్లా కేంద్రంలోని జై భీమ్ చౌరాస్తాలో ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న నాయకులు



మిడ్జిల్‌లో ర్యాలీ..



మహమ్మదాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



దేశాయిపల్లిలో..



కోడూర్‌లో..



మోతీఘనపూర్‌లో..



రాజాపూర్‌లో నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

దయానంద సరస్వతి ద్విశతాబ్ధి జయంతి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో మహర్షి దయానంద సరస్వతి ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఆర్యవైభవం మాసపత్రిక సంపాదకులు తూము సుభాష్‌రెడ్డి రచించిన భారతీయ సంస్కృతి–చరిత్ర పరంపర గ్రంథావిష్కరణను ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య మసన చెన్నప్ప తదితరులు ఆవిష్కరించారు. సభాధ్యక్షుడిగా బాద్మి శివకుమార్ వ్యవహరించగా, పట్లోళ్ల లక్ష్మారెడ్డి గ్రంథ సమీక్ష చేశారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ 'ఆర్యవైభవం మాసపత్రిక ప్రత్యేక సంచిక'ను ఆవిష్కరించారు. అంతకుముందు ఉదయం దేవయజ్ఞ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్ ప్రతినిధులు విఠల్‌రావు ఆర్యా, బాద్మి శివకుమార్, ప్రజ్ఞా శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ పొద్దుటూర్ ఎల్లారెడ్డి, డాక్టర్ మురళీధర్, చంద్రయ్య, బాలయ్య, రాంచంద్రయ్య, జి.శాంతారెడ్డి, రవీందర్‌రెడ్డి, జగపతిరావు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న బీఎస్‌ఐ ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ధ్యాన, జ్ఞాన మార్గం సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు అన్నారు. బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్ జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు కోసం ఆదివారం జిల్లా కేంద్రంలోని భౌద్ద ధర్మసమాజ్ బుద్ద భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ బుద్ధుడి బోధనలు ఆచరణీయమని అన్నారు. భౌద్ద ధర్మ వ్యాప్తి, ధ్యాన జ్ఞాన మార్గ వ్యాప్తి కోసం ప్రభుద్ద భారత్ నిర్మాణమే ఏజెండాగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఆది లక్ష్మయ్య, కన్వీనర్‌గా ప్రవీణ్‌కుమార్, కోకన్వీనర్లుగా రాములమ్మ, రామలింగం, గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా అశోక్ కుమార్, జంగయ్య, వెంకట్రాములు, సురేష్ కుమార్, చెన్నయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. సమావేశంలో బీఎస్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు పరంధాములు, ఉపాధ్యక్షులు సత్తయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంజీవరెడ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పిరమిడ్ ధ్యాన కేంద్రానికి భూమిపూజ..

దేవరకద్ర: కౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో ఆదివారం పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. పిరమిడ్ వల్ల భూమిశక్తి పెరిగి ఓజోన్ పొర అభివృద్ధి చెందుతుందన్నారు. పిరమిడ్ ధ్యానం వల్ల విశ్వమయ ప్రాణశక్తి అధికంగా త్వరితగతిన పొందుతామన్నారు. ధాన్యంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయం ధాన్యం కోసం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పిరమిడ్ ధాన్య ప్రతినిధులు శివరాములు, స్థలదాత రాజుస్వామి, సభ్యులు పరిమళ, గోపాల్, శేఖర్, రాజు, సత్యన్న, శ్రీను, కృష్ణయ్య, దేవన్న, రాములు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠస్వామి పల్లకీసేవ

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం హనుమాన్‌నగర్ వీధిలోగల శ్రీనీలకంఠ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ముంగిపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మూర్తులకు రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన నీలకంఠస్వామి పల్లకీసేవ అత్యంత వైభవంగా సాగింది. ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి పల్లకీసేవలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు చేసిన దైవనామ స్మరణతో ఆప్రాంతమంతా మారర్మోగింది. పల్లకీసేవ ఎదుట భక్తులు భజనలు చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శివశంకర్, ప్రధాన కార్యదర్శి స్వామి, కోశాధికారి సోమయ్య, ఉపాధ్యక్షులు మల్లేష్, ఆనంద్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

ఉచిత విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి



పాలమూరు: దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి సురక్ష భీమా, జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు అమలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలో ఆదివారం సాయంత్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు, ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి, పి.చంద్రశేఖర్, ఎస్‌పీ వెంకటేష్, అంజయ్య, రామాంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

భూత్పూర్: మండలంలోని పోతులమడుగులో కాంగ్రెస్ నాయకుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో వాల్యానాయక్ తండా జట్టు విజయం సాధించింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 టీంలు పోటీల్లో పాల్గొనగా, పోతులమడుగు, వాల్యానాయక్ తండా జట్లు ఫైనల్‌లో తలబడ్డాయి. వాల్యానాయక్ తండా విజయం సాధించగా, రూ.20వేల నగదు, రన్నర్ జట్టుకు రూ.10వేల నగదును ఆదివారం కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. టీపీసీసీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సాధిక్, మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ హర్యానాయక్, ఎంపీటీసీ ఊషన్న, నాయకులు పాల్గొన్నారు.

గండేడ్: క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని పెద్దవార్వాల్ సర్పంచ్ లలిత తెలిపారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహారావు, ఎండీ గౌస్‌పాషా, బీజేవైఎం అధ్యక్షుడు వెంకటేశ్, కాశీనాథ్, కృష్ణయ్య, అనిల్, శేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

మిడ్జిల్: ప్రజలకు ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యవారిపల్లిలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయనతో పాటు మహిళా నాయకురాలు బాలత్రిపుర సుందరి మాట్లాడారు. రైతులకు రుణామాఫీ, ఉచిత ఎరువులు ఇస్తామని హామీ ఇచ్చి, మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి, దళితలకు మూడు ఎకరాల భూమి ఏమైందని ప్రశ్నించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నరేందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి, వెంకట్‌రెడ్డి, బాలరాజు, శేఖర్, గణేష్, మల్లేష్ పాల్గొన్నారు.

కమనీయం శివపార్వతుల కల్యాణం



పుట్టపల్లిలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లి శివాలయంలో ఆదివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. పూజారి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మధ్య రమణీయంగా కొనసాగించారు. గ్రామంలో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణోత్సవాన్ని వీక్షించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కౌకుంట్ల మండల కేంద్రంలో శివాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ వద్ద అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించారు.

అన్నదానం..

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మహా శివరాత్రి సందర్భంగా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మాపూర్ శివాలయం వద్ద గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రామకృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

భూత్పూర్: మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు, జాగరణ అనంతరం ఆదివారం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. రామలింగేశ్వర దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, అశోక్ గౌడ్ దంపతులు కల్యాణం నిర్వహించారు.

నవాబుపేట: మండల కేంద్రంలోని కాశీనాథుడి ఆలయంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మండలంలోని దొడ్డిపల్లి శివాంజనేయ ఆలయం, ఇప్పటూర్, రుద్రారం, కొల్లూర్, కోటచింతల, మరికల్ గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మహమ్మదాబాద్: మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని మహమ్మదాబాద్ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతో మంది భక్తులు మహాశివుడి కల్యాణోత్సవానికి తరలివచ్చి తిలకించారు.



కౌకుంట్లలో అగ్నిగుండం కార్యక్రమం

గండేడ్: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని సల్కర్‌పేట్ అంతర్గంగ శివాలయానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి శివపార్వతుల కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు ఎంతో మంది భక్తులు తరలివచ్చారు. మండలంలోని వెన్నాచేడ్, పెద్దవార్వాల్, చిన్నవార్వాల్ గండేడ్ తదితర గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com